# హెపిటైటీస్ సి మరియు హెచ్.ఐ.వి.

## HEPATITIS C AND HIV

Fact Sheet No. - 507

### హెపిటైటీస్ సి అంటే ఏమిటి?

హెపిటైటీస్ సి అంటే వైరస్ వలన సంక్రమించే లివర్‌కి సంబంధించిన వ్యాధి. హెపిటైటీస్ సి వెరస్ చెడు రక్తం ద్వారా విస్తరిస్తుంది. మాదక ద్రవ్యములు వాడేవారికి ఎక్కువగా హెచ్.ఇ.పి.సి ఉంటుంది. కామ వికారాల వలన కూడా హెచ్.ఇ.పి.సి విస్తరిస్తుంది.

సంక్రమణ రక్తం ద్వారా హెచ్.ఐ.వి. కన్నా హెచ్.ఇ.పి–సి తొందరగా మరియు తేలికగా వ్యాపిస్తుంది. కొన్ని సార్లు మీకు హెచ్.ఇ.పి.సి. వ్యాధి వున్నా తెలియదు. 15% నుండి 30% వరకు వైద్యం లేకుండానే వారి శరీరం హెచ్. ఇ.పి.సి.ని నయంచేస్తుంది. మిగిలిన 70% నుండి 85% వరకు మొండి వ్యాధిగా తయారవుతుంది, సరి అయిన వైద్యం చేయించితే తప్ప లేకపోతే ఆ వైరస్ శరీరంలో అలాగే ఉండి పోతుంది.

హెచ్.ఇ.పి.సి. వ్యాధి వున్నప్పటికి అది 10 సంవత్సరాల వరక కూడా ఎటువంటి కీలక హాని చేయకపోవచ్చు, కాని కొన్ని పరిస్థితులలో అది కాలేయం చెడిపోవుటకు దారితీస్తుంది, మరియు దానివల్ల లివర్ పనిచేయక చనిపోతారు.

### ఏవిధంగా హెచ్.ఇ.పి.సి వ్యాధిని గుర్తించవచ్చు?

హెచ్.ఇ.పి.సి. లివర్‌కు హాని కలిగించినప్పుడు, లివరు రసాయనాలకు రక్త పరీక్షలు చేసినప్పుడు విపరీత ఫలితాలు చూపుతాయి. (మరింత సమాచారం కొరకు నెం.122 వాస్తవ సమాచార పత్రం చూడవలెను). చాలా ఎక్కువ శాతంలో అలినైన్ లాస్సిమెనేస్ (ALT) మరియు ఆల్కలైన్ పాస్‌సేటి (ALP) కనిపంచుట దీని లక్షణము. ఒక్కొక్క సారి రక్త పరీక్షలలో ఏవిధమైన లక్షణాలు కనిపించనప్పటికి లివరు చెడిపోతుంది. ప్రత్యేకించి ఇతరులు మాదక ద్రవ్యముల కొరకు ఉపయోగించిన సామాగ్రి మీరు ఉపయోగించన్నటికీ, హెచ్.ఐ.వి. సంక్రమణ ఉన్న రక్తం ద్వారా కానీ లేక రక్త సంబంధితమైన వాటితో మీకు సంబంధం లేనప్పటికీ, మీకు హెచ్.ఐ.వి. వుంటే, హెచ్.ఇ.పి.సి. కొరకు పరీక్షలు చేయించుకోవటం మంచిది.

హెచ్.ఇ.పి.సి. రక్త పరీక్షలకు హెచ్.ఇ.పి.సి. వ్యాధి నిరోధక వ్యవస్థ పరీక్ష మరియు వైరల్ లోడ్ పరీక్ష చేయించాలి. ఇవి హెచ్.ఐ.వికి చేయు రక్త పరీక్షలవలెనే ఉంటాయి. హెచ్.ఇ.పి.సిలో వైరల్ లోడు కోట్లలో ఉండవచ్చు. హెచ్.ఐ.వి.లో మాదిరిగా ఇవి వ్యాధిని విస్తరించు పరిస్థితులను తెలుపవు. 20% ప్రజలలో హెచ్.ఇ.పి.సి. వ్యాధి నిరోధక వ్యవస్థకు జరుగు పరీక్షలు.

20% హెచ్.ఐ.వి. మరియు హెచ్.ఇ.పి సి వున్న రోగులలో, హెచ్.ఇ.పి.సి. కొరకు జరిపే వ్యాధినిరోధక వ్యవస్థ పరీక్షలు హెచ్.ఇ.పి.సి. వ్యాధి వున్నట్లు తెలుపవు. అధిక లివర్ రసాయనాలు శాతం మరియు హెచ్.ఐ.వి. ఉన్న రోగులు తప్పని సరిగా హెచ్.ఇ.పి.సి. వైరల్‌లోపరీక్ష చేయించుకోవాలి.

లివర్ ఎంత వరకు పాడయినదో తెల్సుకొనుటకు కొంత మంది ఆరోగ్య కార్యకర్తలు బైయాప్సీ అనే పరీక్షను చేయిస్తున్నారు. ఒక సన్నని సూది మీద లివరు కణములు జమచేసి దానిని మైక్రో స్కోప్ క్రింద పెట్టి చూస్తారు. లివర్ ఎంత దెబ్బ తిన్నదో తెల్సుకోవటానికి బైయాప్సీ చాలా మంచి పరీక్ష.

**హెచ్.ఇ.పి.సి కి వైద్యం చేయుట ఎలా?**

చాలా వరకు అన్ని కేసులలో హెచ్.ఇ.పి.సి వ్యాధి నయమౌతుంది. సంక్రమణ జరిగిన వెంటనే ఇన్‌టర్‌ఫెరన్‌తో వైద్యం మొదలు పెట్టాలి. హెచ్.ఇ.పి.సి. లక్షణాలు ముందుగా ఫ్లూ జ్వరంవలె కనిపించవచ్చు. చాలా కేసులలో సంక్రమణ జరిగిన చాలా సంవత్సరాల తరువాత కాని వ్యాధి నిర్ధారణ చెయ్యలేరు.

వైద్యం చేయాలి అంటే ముందుగా ఏటైపు హెచ్.ఐ.పి.సి. వున్నది మీకు అని తెల్సుకోవాలి. ఇవి 6 రకాలు హెపిటైటీస్-సి జీనోటైపులు ఉన్నాయి. భారతదేశంలో చాలా మందికి జీనోటైపు 2 మరియు 3 రకాలు ఉన్నాయి. కొందరికి జీనోటైపు 1 లేక 4 జీనోటైపు 2 లేక 3 కన్నా, 1 & 4 కి వైవిధ్యం చాలా కష్టం.

సాధారణంగా హెపిటైటీస్-సి వైద్యంకి మందులు ఇన్‌టర్ ఫెరన్ మరియు రిబవిరిన్ కలిపి వాడాలి. ఇన్‌టర్‌ఫెరన్ ఇంజక్షన్‌గా చర్మంక్రింద భాగంలో వారానికి 3 సార్లుగా ఇవ్వాలి. రిబవిరిన్ మాత్రలుగా రోజుకి 2 సార్లు తీసుకోవాలి. ఈ మందుల వలన కొన్ని ప్రమాదకరమైన ఇతర బుగ్మతాలు, ఫ్లూ జ్వరంలాంటివి వస్తాయి. కోపం, మానసికంగా కృంగిపోవుట, ఎర్రరక్త కణముల సంఖ్య తగ్గటం (పాలిపోయినట్లుగా) మరియు తెల్ల రక్తకణములు తగ్గటం లాంటివి జరుగుతాయి.

రిబవిరిన్ రక్తములో డి.డి.ఎల్. సంఖ్య పెంచుతుంది (ఆంటీరిటాలిరల్ మందు కూడా సేకెండ్‌లైన్ మందుగా వడవచ్చు) మరియు దీనివలన ఇతర బుగ్మతాలు వస్తాయి. ఒకే సమయంలో రిబవిరిన్ మరియు జిడవుడిన్ (AZT) వాడరాదు. రిబవరిన్ పుట్టుకతో వచ్చే అనేక లోపాలు (అవిటి తనం) కారణం అవుతుంది. స్త్రీలు గర్భాన్ని ధరించ టానికి కనీసం 6 నెలల ముందు నుండి ఇది వాడకూడదు. గర్భిణి సమయంలో కూడా ఈ మందులు వాడరాదు. పురుషులు స్త్రీ గర్భంధరించటానికి సహకరించే సమయానికి కనీసం 6 నెలలు ముందు నుండి రిబవిరిన్ వాడరాదు. 2001 లో హెచ్.ఇ.పీ.సి.కి వైద్యం చెయుట కొరకు పెగిలేటెడ్ ఇన్‌టర్ ఫెరన్‌గా పిలవబడే క్రొత్త మందును ప్రవేశపెట్టినారు. పెగిలేటెడ్ ఇన్‌టర్ ఫెరన్ రక్తంలో చాలా కాలం ఉంటుంది. వారమునకు ఒక్క ఇన్‌జక్షన్ మాత్రమే సరిపోతుంది. పెగిలేటెడ్ ఇనటర్‌ఫెరన్ దాని అసలు రూపం కన్నా గట్టి తనం చూపిస్తుంది. దీనిని రిబవిరిన్ కాంబినేషన్‌తో కలిపి వాడవచ్చును. పెగిలేటెడ్ ఇన్‌టర్ ఫెరన్ మరియు రిబవరిన్ హెచ్.ఇ.పి.సి.కి చాలా మంచి వైద్యం. వైద్యం తరువాత 40% జినోటైపు 1 రోగులలో మరియు 80% జినోటైపు 2 లేక 3 రోగులలో తెల్సుకోలేనంతగా హెచ్.ఇ.పి-సి వైరల్ లోడ్ తగ్గిపోతుంది. దీని అర్థం వారి రక్తంలో హెచ్.సి.వి.సంఖ్య చాలా తక్కువగా ఉన్నట్లు పరీక్షలో తెలుస్తుంది. ఈ సంఖ్య ఉన్నవారిలో హెపిటైటీస్ సి ఒక్కటే ఉంటుంది. వైద్యం తరువాత కూడా పరీక్షలో హెచ్.సి.వి. ఉన్నదని తెల్సినప్పుడు ఇన్‌టర్‌ఫెరన్ తక్కువ మోతాదులో వాడుతూ ఉండాలి. దీనిని “మెయిన్‌టెనెన్స్ తెరఫి” అంటారు. హెచ్.ఇ.పి – సి వైద్యం బాగా పనిచేయుట అనేక కారణాల మీద ఆధారపడుతుంది. హెచ్.సి.వి. వైద్యం అందరిలోనూ

బాగా పనిచేస్తుంది అని అనుకోలేము. ఏ వ్యాధి ఉన్నప్పటికీ బాగానే వుంటారు.

1. హెపిటెటీస్ సి 2 లేక 3 రకం వుంటే
2. తక్కువ హెప్పిటైటీస్ సి వైరల్ లోడ్‌తో మొదలు అయితే
3. హెచ్.ఇ.పి.సి. లివర్ డామేజ్ చెయ్యక ముందే వైద్యం మొదలు పెడితే
4. స్త్రీలకు
5. 40 సంవత్సరాల మధ్య వయస్సువారికి
6. మత్తు పానియాలు త్రాగని వారికి

**హెచ్.ఇ.పి-సిని ఏవిధంగా ఆపవచ్చా?**

హెచ్.ఇ.పి. ఎ లేక హెచ్.ఇ.పి.బి. నుండి రక్షణ పొందుటకు టీకా మందు ఉన్నప్పటికి హెచ్.ఇ.పి.సి.కి టీకా మందు లేదు. హెచ్.ఇ.పి.సి. సంక్రమణతో ఉన్నవారి రక్తపు ఛాయల నుండి తప్పించుకుని జాగ్రత్తగా ఉండాలి.

హెచ్.ఇ.పి.సి. సంక్రమణ రాకుండా ఉండటానికి మంచి మార్గం. మాదక ద్రవ్యాములకు అలవాటు పడిన వారి సామాగ్రి మీరు వాడరాదు, మరియు హెచ్.ఇ.పి.సి. సంక్రమణ ఉన్నవారి రక్తంతోను మరియు ఇతర సంబంధాలకు దూరంగా ఉండాలి. అప్పుడు హెచ్.ఇ.పి.సి. సంక్రమణకు అవకాశాలు తక్కువ అవుతాయి.

**హెచ్.ఇ.పి.సి మరియు హెచ్.ఐ.వి. రెండూ కలసి సోకినప్పుడు?**

హెచ్.ఐ.వి. మరియు హెచ్.ఇ.పి.సి. రెండూ సంక్రమణ రక్తం వలన విస్తరిస్తాయి. అందుకనే చాలా మందికి రెండు వైరస్‌లు అంటుకుంటాయి. హెచ్.ఐ.వి. కేసుల్లో త్వరగా అభివృద్ధి చెందుతుంది. హెచ్.సి.వి. నుంచి లివర్ వ్యాధి వృద్ధి అవ్వటం వలన మరియు రెండు కలసి అంటుకొనుట వలన కొన్ని ప్రత్యేక సమస్యలు ఉంటాయి. హెచ్.ఐ.వి.వలన లివర్‌కు సంబంధించిన హెచ్.సి.పి వ్యాధి తొందరగా వృద్ధి చెందుతుంది. హెచ్.సి.పి.వలన హెచ్.ఐ.వి.మరింత ప్రమాదకరంగా మారుతుంది. ఇది లివర్ చెడిపోవటం వలన కూడా కావచ్చు. కాని హెచ్.ఇ.పి. సి అంటి రిట్రీవైరల్ (ARV) వలన ఆగదు.

రెండు వ్యాధలు ఒకేసారి రావటం వలన మానసికంగా చాలా కృంగిపోతారు. దీని వలన మందులు సరిగా వేసుకోరు (Poor adherence సమాచార పత్రం 405 చూడాలి) వీరిలో సమస్యలు గురించి ఆలోచించటం ఎక్కువగా ఉండవచ్చును (సమచార పత్రం 505 లో చూడవలెను)

హెచ్.ఐ.వితో బాధపడుతున్న రోగులలో హెచ్.ఇ.పి.సి తీవ్రత చాలా ఎక్కువగా ఉంటుంది. కనుక లివరు తొందరగా పాడైపోయే అవకాశం ఉంటుంది.

రెండు వ్యాధులు ఉన్నవారిలో హెచ్.ఇ.పి.సి. జీన్‌టైపు 1 వున్న వారిలో 25% నయం అయినది. హెచ్.ఇ.పి.సి 2 & 3 వున్నవారిలో 50% వరకు నయం అయినది.

హెచ్.ఐ.వి. వున్న రోగులచే హెచ్.ఇ.పి.సి. వ్యాధి ఎక్కువగా వ్యాపించే అవకాశాలు ఉన్నవి. ఎందుకంటే వారిలో వైరల్ లోడ్ ఎక్కువగా ఉంటుంది.

కొన్ని సందర్భాలలో హెచ్.ఇ.పి.సి.కి ముందుగా వైద్యం చెయ్యాలి. దీని వలన హెచ్.ఐ.వి. మందులు వాడటానికి మరియు హెచ్.ఐ.వి.కి వైద్యం చెయుటకు లివరు పరిస్థితి బాగుంటుంది.

హెచ్.ఐ.వి.ని మరియు హెచ్.ఇ.పి.సి కి ఒకేసారి వైద్యం చేయుట చాలా క్లిష్టము. మీకు వైద్యం చేయు వైద్యునకు మీకు కల ఇతర ఆరోగ్య సమస్యల గురించి అవగాహన ఉండుట చాలా అవసరం.

కొన్ని సందర్భాలలో హెపిటైటీస్ సి కి ముందుగా వైద్యం చేయవలసి వస్తుంది. ఒక్కోసారి సిడి4 కణాల సంఖ్య ఎక్కువ ఉండి మరియు హెచ్.ఐ.వి. వైరల్ లోడు తక్కువగా ఉన్నప్పుడు హెచ్.ఐ.వి.కి వైద్యం అవసరం ఉండదు. ఇలాంటి సందర్భాలలో హెచ్.ఇ.పి.సికి ముందుగా వైద్యం చెయ్యాలి. హెచ్.ఇ.పి.సికి వాడుతున్న మందుల వలన లివర్ బాగుపడుతుంది మరియు దీనివలన హెచ్.ఐ.వి.కి వాడేమందులు బాగా పనిచేస్తాయి.

హెచ్.ఇ.పి.సీ అంటుకున్నప్పుడు సిడి4 కణాల పెరుగుట చాలా నెమ్మదిగా జరుగుతుంది. హెచ్.ఐ.వి మరియు హెచ్.సి.వి. కి ఒకే సమయంలో వైద్యం చేయటం చాలా కష్టం. మీకు వైద్యం చేసే వైద్యునికి రెండు వ్యాధుల గురించి తప్పనిసరిగా మంచి అవగాహన ఉండాలి.

**చివరిగా.....**

ఆమెరికాలో హెచ్.ఇ.పి.-సి ప్రమాదకరమైన చాలా పెద్ద ఆరోగ్య సమస్య హెచ్.ఐ.వి కన్నా హెచ్.ఇ.పి.-సి చాలా ఎక్కువ మందికి ఉన్నది. కానీ ఆ విషయం వారికి తెలసి ఉండక పోవచ్చు. హెచ్.ఇ.పి-సి జబ్బు చాలా కాలం నుండీ ఉన్నప్పటికీ అది ఇతర ఆరోగ్య సమస్యలను కలిగించక ముందే, లివర్ పాడైపోతుంది. అప్పుడు జబ్బు బయట పడుతుంది.

హెచ్.ఐ.వి. వ్యాధి హెచ్.ఇ.పి-సి వ్యాధి సమస్యను మరింత క్లిష్టపరుస్తుంది. హెచ్.ఇ.పి-సి ఉన్నందు వలన లివర్ పాడవుతుంది మరియు దీని వలన హెచ్.ఐ.వి.కి సంబధించిన మందులు వాడుట కష్టమవుతుంది. హెచ్.ఐ.వి. ఉన్నవారు తప్పనిసరిగా హెచ్.పి.సి. కొరకు పరీక్షలు చేయించుకోవాలి.

తొందరగా వ్యాధి నిరోధక చర్యలు తీసుకొనుట మంచిది. హెచ్.ఐ.వి రోగులకు హెచ్.సి.వి. అంటుకున్నుడు మత్తు పానీయాలు తప్పక మానాలి. ఎందువలన అంటే మత్తు పానీయాలు లివర్‌కు మరింత హాని చేస్తాయి.

హెచ్.ఐ.వి. మరియు హెచ్.ఇ.పి. రెండు జబ్బుల వలన బాధపడు రోగులు హెచ్.ఇ.పి.ఏ & బి సంబంధిత రక్త పరీక్షలు చేయించుకోవాలి మరియు అందుకు సంబంధిత వ్యాధి నిరోధక కణాలు లేకపోతే వారు హెచ్.ఇ.పి. ఎ & బి వ్యాధి నిరోధక టీకాలు తీసుకోవాలి.

హెచ్.ఐ.వి. మరియు హెచ్.సి.వి. రెండు వ్యాధుల చేత బాధపడు రోగులకు వైద్యం చేయుట చాలా కష్టం. ఈ వ్యక్తులు రెండు వ్యాధుల గురించి అవగాహన ఉన్న వైద్యుడను సంప్రదించాలి.